విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 29, జూన్ 2023

పత్రిక వారధులు పై వ్యాఖ్యలు హేయం

విశాలాంధ్ర - రాయదుర్గం : పత్రికా వారధులు విలేకరులపై వ్యభిచార గృహాలు బ్రోకర్లు కంటే హీనమనీ కాపు రామచంద్ర రెడ్డి చేసిన వ్యాఖ్యలను సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి చిరుతల మల్లికార్జున తీవ్రంగా ఖండించారు. రాయదుర్గం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలోని బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ రాయదుర్గం పట్టణంలోని ఓ పత్రిక సమావేశంలో ఏర్పాటు చేసిన కాపు రామచంద్ర రెడ్డి ఈనెల 26వ తేదీన రాష్ట్ర భవనాల అతిథి గృహంలో విలేఖరులపై దుష్ప్రచారాలు, దూరసుగా అసభ్య పదజాలాతో ప్రవర్తించడం చాలా దారుణమని, భారత సీపీఐగా తీవ్రంగా ఖండించారు. పాత్రికేల వృత్తి చాలా పవిత్రమని, ప్రభుత్వానికి ప్రజలకు, నాయకులకు వారధుల పనిచేస్తూ ప్రభు త్వంలో మంచి చెడు జరుగుతున్న ప్రజలకు వివరిస్తూ వారి భుజస్కందాలపై వేసుకుంటూ వారికి ఎలాంటి జీతభత్యాలులేక సమాజ శ్రేయస్సు కోసం, తమ వృత్తి కోసం, మంచి కోసం, సమాజానికి చేరువేసేలా పాటుపడుతూ ఉంటూ పత్రిక రంగం విలేకరులపై దురుసుగా ప్రవర్తించడం చాలా దారుణం అన్నారు.

అధికార రాజకీయ పార్టీగా ఉంటూ ప్రజాస్వామ్యం మిమ్మల్ని ప్రశ్నించే హక్కు లేదా అంటూ విమర్శించారు. పత్రిక విలేకరులు ప్రశ్నిస్తే వారిపై కూడా దాడులు చేస్తారా అని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే వ్యవస్థను ధ్వంసం చేశారు. దండించే వారిపై దాడులు చేస్తూ అణగతుక్కుతూ మీపై వ్యతిరేకత వార్తలు రాస్తే అలాంటి వారిపై కూడా చర్యలు చేపట్టడం చాలా దారుణమన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా విలేఖర్లకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ తాలూకా కార్యదర్శి ఎం నాగార్జున, తిప్పేస్వామి, గురుస్వామి, అంజి, నరసింహులు, దుర్గన, సరమ్మస్ వలి, నాగరాజు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగుల భవన నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలో దివ్యాంగుల భవన నిర్మాణ కొరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ ఇంచార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఐదు సెంట్లు ప్రభుత్వ స్థలం మంజూరు చేశారు. బుధవారం భవన నిర్మాణ పనులు చేపట్టుటకు మండల ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి భూమిపూజ పనులు ప్రారంభించారు. వికలాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగిన మాకు స్థలం ఇప్పించింది లేదు,మా సమస్యకు పరిష్కారం చూపింది లేదు, కానీ గత సంవత్సరంలో వికలాంగుల దినోత్సవం ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి హాజరైన సందర్భంగా మా సమస్యను విన్నవించడం జరిగింది. వెంటనే మాజీ ఎమ్మెల్యే విశ్వ అన్న దృష్టికి తీసుకువెళ్లి, తర్వాత ఎమ్మార్వో పరిష్కరించి, ఐదు సెంట్లు స్థలం మంజూరు చేసి భవన నిర్మాణంకు తమ వంతు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. విడపనకల్ వైకాపా నాయకుడు కరణం భీమిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ గిరి బాబు, విడపనకల్ దేశాయి సిద్ధార్థ, వైసిపి నాయకులు హంపయ్య, ఉమాశంకర్, లాలెప్ప,వికలాంగుల సభ్యులు వన్నూర్ బీ,ప్రకాష్,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జీపు జాత ప్రచారాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-శింగనమల : ఏపీరైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26నుండి జూలై 2వరకు గార్లదిన్నె మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో జీపుజాత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీ. నారాయణస్వామి, ఏపీ రైతు సంఘం శింగనమల నియోజకవర్గం కార్యదర్శి రాము ఆధ్వర్యంలో జీపు జాతా ప్రచార కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరానికి 10,000సాగు సాయం మన ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాల వల్ల ప్రతి రైతు 2,45,000 రుణభారంతో ఉన్నారని, దేశంలో ఆత్మహత్యలలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉన్నదని, రైతుల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న సన్న కారు రైతులు, కౌలు రైతులకు రుణభారం అధికమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆత్మహత్యలు నివారించడానికి రెండు ఎకరాలకు 20000సాగు సహాయం అందించాలని, ప్రతి ఎకరానికి పదివేలు పెట్టుబడికివ్వాలని, అన్ని రకాల విత్తనాలు, పురుగు మందులు 90 శాతం సబ్సిడీతో అందించాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ఆలోచనను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్తును కొనసాగించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రైతుల్నా, కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలని. 50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతినెలా 10000రూపాయలు పింఛన్ అందించాలనే డిమాండ్లతో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. రైతులు కౌలు రైతులు కూలీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు శిఖరాలు అవరోధించాలి

విశాలాంధ్ర - యాడికి : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలని క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వగోపాల్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది గురుకుల పాఠశాలకు 16 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల అనంతపురం జిల్లా క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి అ విద్యార్థులకు అభినందిస్తూ పాఠ్య పుస్తకాలు. పెన్ను పెన్సిల్లు అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యులు ఇద్దరు బదిలీపై వెళ్తున్న వారిని చవ్వా గోపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చవ్వా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పిల్లలకు చదువు బాగా చెప్పడం వల్లే గురుకుల పాఠశాలకు ఈ సంవత్సరం 16మంది విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషించదగ్గ విషయమని ఆయన ఉపాధ్యాయు లను పిల్లలను కొనియాడారు. ఇలాగే పిల్లలు మంచి చదువులు చదువుకొని గ్రామానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల ఎదుగుదల కోసం తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. గ్రామ సర్పంచ్ భర్త రామాంజనేయులు. ఉప్పలపాడు గ్రామ మాజీ సర్పంచ్ కిట్ట. అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గండికోట లక్ష్మణ్. రియల్ ఎస్టేట్ వ్యాపారి బద్దెల రాముడు. తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - రాప్తాడు : ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం కౌలు రైతు సంఘంరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సనప నీళ్లపాల రామకృష్ణ మాట్లాడుతూ ఆత్మకూరు మండల వ్యాప్తంగా కౌలు రైతులకు వైఎస్ఆర్ ప్రభుత్వం, గుర్తింపు కార్డులు జారీ చేసింది. ఈ సంవత్సరం సుమారు 5లక్షల 70వేల కార్డులు ఇస్తామని జిల్లాల వారిగా టార్గెట్ నిర్ణయించింది. కౌలు రైతులు సచివాలయంలో

గుర్తింపుకార్డు మంజూరు చేస్తున్నారు,కౌలు రైతులు వెంటనే సచివాలయానికి పోయి దరఖాస్తు చేసుకోవలెను సచివాలయంలో ధరఖాస్తూ ఫారం ఇస్తున్నారన్నారు. మీరు చేయవలసిన పని ఏమిటి! మీరు గ్రామ సచివాలయంలోని విలేజ్ రెవెన్యూ ఆఫీసర్(వి.ఆర్. ఓ)కలసి ధరఖాస్తులు ఫారాలు ఇవ్వమంటే ఇస్తారు అన్నారు. అవి తీసుకుని అందులో వివరాలు పూర్తి చేసి, జతపర్చవలసిన పత్రాలు జతచేసి వి ఆర్ ఓ కు ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఒక వేళ భూయజమాని సంతకం పెట్టకపోతే గ్రామ సచివాలయంలో ఉన్న వి. ఆర్. ఓ ద్వారా గ్రామ సచివాలయంలోని వాలంటీర్స్ వెళ్ళి భూ యజమానులచే సంతకం పెట్టించమని డిమాండ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పంటల సాగుదారు హక్కుల చట్టంలో ఏముంది అంటే భూయజమానులకు, కౌలురైతుల మధ్య గ్రామ సచివాలయం వాలంటీర్స్ అనుసంధానంగా వ్యవహరిస్తారని పేర్కొంది.కాబట్టి కార్డులు ఇప్పించే భాధ్యత ప్రభుత్వానిదే. మన సంఘం నాయకులు, కార్యకర్తలు విఆర్ఓ ఆఫీసు నుండి దరఖాస్తులు తీసుకుని కౌలురైతుల వివరాలు పూర్తి చేసి ఫోటో, ఆధార్ కార్డు తదితర పత్రాలు విఆర్ఓకు ఇచ్చి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే వైసీపీ కుట్ర

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి వారి కుటుంబాలకు వరం లా ఉపయోగ పడుతున్న మహాత్మ గాంధి జాతీయ ఉపాధి పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. ఈమేరకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి తో కలసి బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అప్పట్లో 40వేల కోట్ల రూపాయల బడ్జెట్ తో దేశ వ్యాప్తంగా అమలయ్యేలా మహాత్మ గాంధి జాతీయ ఉపాధి పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయంలో ఉపాధి హామీ పథకం అనంతపురం జిల్లా నుండే ప్రారంభమైందని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలకు అక్షయ పాత్ర లాంటి ఉపాధి హామీ పథకానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి సమాధి కడుతున్నాడని మండిపడ్డారు.రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం క్రింద యేటా 5 వేల కోట్ల రూపాయల వరకు పనులు చేయాల్సి ఉండగా వాటికి వైసిపి ప్రభుత్వం స్వస్తి పలికిందని విచారం వ్యక్తంచేశారు. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి నట్లు రికార్డుల్లో మాస్టర్లు సృష్టించి కంచే చేను మేసిన చందంగా సంభందిత అధికారులే విచ్చల విడిగా దోచుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంలో అధికారులు కొల్లగొట్టిన సొమ్ముపై సంపూర్ణ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 100 పనులు చేసే అవకాశం అవసరత ఉన్నాయని అయితే సంభందిత అధికారులు కూలీలతో కేవలం మట్టి పనులు మాత్రమే చేయించడం దుర్మార్గమని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.కరోనా విపత్కర సమయంలో వ్యవసాయ కూలీలు వలసలు వెళ్ళినప్పుడు వారికి పనులు కల్పించి కడుపు నిండా అన్నం పెట్టిన పథకాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు. జాతీయ ఉపాధి హామీ పథకం ఏ ఉద్దేశంతో ప్రవేశ పెట్టారో దాన్ని నెరవేర్చకోతే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని వ్యవసాయ కూలీలకు సీపీఐ అండగా నిలబడి పోరాడు తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని జాఫర్ హెచ్చరించారు.

కాపు రామచంద్రారెడ్డి విలేకర్లకు క్షమాపణ చెప్పాలి...: విధి నిర్వహణలో ఉన్న విలేకర్లను రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దుర్భాషలతో తూలనాడడం హేయమైన చర్యగా సీపీఐ భావిస్తోందని ఆయన మాటలు తీవ్రంగా ఖండిస్తున్నామని జాఫర్ అన్నారు.అక్షరమే ఆయుధంగా చేసుకుని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రపంచానికి తెలియజేసే విలేకర్లను

వ్యభిచార గృహాల బ్రోకర్ల కంటే హీనులని కాపు రామచంద్రారెడ్డి పేర్కొనడం అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి పదజాలం ఉపయోగిస్తున్న కాపు రామచంద్రారెడ్డి ప్రభుత్వ విప్ పదవికి అనర్హుడని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విప్ కాపు రామచంద్రారెడ్డి విలేకర్ల సమాజానికి క్షమాపణ చెప్పాలని తన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 3లక్షలా 45వేల 750జాబ్ కార్డులు ఉన్నాయని అయితే సంభందిత అధికారులు వారికి సరైన పనులు కల్పించడం లేదని ఏకరువు పెట్టారు. పథకం ప్రారంభదశలో ఉన్న సాంకేతిక పద్ధతిని వైసిపి ప్రభుత్వం నీరుగార్చడంతో ఉపాధి కూలీలకు తీవ్రంగా నష్టం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కూలీలకు పనిదినాలు తగ్గుతున్నాయని దొంగ మస్టర్లు శృష్టించి వారి కడుపులు కొడుతున్నారని డ్వామా అధికారులపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఉపాధి హామీ పథకంలో సుమారు 96రకాల పనులు ఉన్నాయని అధికారులు వాటిపై శ్రద్ధ వహిస్తే కూలీలకు సరిపడా పనులు కల్పించవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డు నిమిత్తం లేకుండా ప్రతి ఒక్క కూలీకి 2వందల రోజులు పని కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా 6 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో అధికారులు కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై గతంలో అనేక మార్లు డ్వామా పిడి కి ఫిర్యాదు చేశామని అయితే ఆయన పట్టించుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. డ్వామా కార్యాలయానికి ఎప్పుడు వెళ్ళినా సంభందిత ప్రాజెక్టు డైరెక్టర్ వైసిపి లీడర్లతో సమావేశంలో ఉంటాడని ఆపార్టీ కార్యాలయాన్ని తలపించేలా ఉంటుందని తూర్పారబట్టారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని లేనిపక్షంలో డ్వామా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యవర్గ సభ్యుడు మల్లెల శ్రీనివాసులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ షాపులను సీజ్ చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు : రైతుల సమస్యలపై బుదువారం సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సీపీఐ నియోజక వర్గం కార్యదర్శి వీరభద్రస్వామి అగ్రికల్చర్ అదికారి కె.స్వాతి కి వినతిపత్రం సమర్పించారు. బి.గోవిందు మాట్లాడుతూ గుంతకల్లు మండలంలో ఖరీఫ్ సీజన్ మొదలయ్యిందని రైతులందరూ విత్తనాల వేయుటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాలను అదేవిధంగా ఫర్టిలైజర్స్ పిచికారి మందులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్మి రైతులను మోసం చేస్తున్న వారిపై అదేవిధంగా ప్రభుత్వం నిషేధం విధించినటువంటి పిచికారి మందులను కొందరు ఫర్టిలైజర్స్ షాపులు వారు విచ్చలవిడిగా అమ్ముతూ రైతులను మోసం చేస్తు న్నా వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి షాపు లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఫర్టిలైజర్ షాపులో ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం 90శాతం సబ్సిడీతో రైతులకు పిచ్చికారి మందులను ఎరువులను వ్యవసాయ పరికరాలను డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా కేంద్రాల దగ్గర ప్రభుత్వం రైతులు పండించిన టువంటి పంటను నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వం గిడ్డంగులను నిర్మించాలన్నారు. ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో రైతులందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామంజినేయులు,రైతు సంఘం నియోజకవర్గం నాయకులు రామాంజనేయులు,పి.వెంకటేశు, చిన్నా,రాయుడు,వెంకటేశు,చెన్నకేశవులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్దే లక్ష్యంగా భారతదేశం"

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: భారతదేశం జి-20 దేశాలకు అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో అనంత

పురంలోని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, అభివృద్ధి చెందుతున్న దేశాల పరిశోధన, సమాచార వ్యవస్థ, న్యూఢిల్లీ మరియు ప్రభుత్వ కళాశాల (ఎ), అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో జి-20 ఉపన్యాస పరంపరలో భాగంగా బుధవారంనాడు ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. ఎ. కోరి ముఖ్య అతిథిగా పాల్గొని "జి-20 దేశాలకు అధ్యక్షత వహిస్తున్న సందర్భంగా భారతదేశం సుస్థిరాభివృద్ధి సాధించడానికి లింగ సమానత్వం, శాంతి, న్యాయం, సంపూర్ణ విద్యావిధానం వంటి లక్ష్యాలకు ప్రాధాన్యత ఇస్తుంద"న్నారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం, అంతర్జాతీయ సంబంధాలశాఖ డీన్ ఆచార్య ఎన్. సుబ్రహ్మణ్యరాజు కీలకోపన్యాసం చేస్తూ జి-20లో భారతదేశ క్రియాశీల పాత్ర గురించి వివరించారు. ముఖ్యంగా "భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరిహద్దుల్లోని సంఘర్షణలు, ఉగ్రవాదం, వాతావరణ మార్పులు వంటి సవాళ్లను ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రపంచ మార్పుకోసం భారత దేశం ఉత్ప్రేరకమైన పాత్రను పోషిస్తోంద"ని అన్నారు. అంతకాకుండా జీవవైవిధ్యం, సాంకేతిక పరివర్తన, సమ్మిళితాభివృద్ధి వంటి వాటిపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ఐక్యరాజ్య సమితి, రాయచూర్ జిల్లా, కర్నాటక రాష్ట్ర యువ కేంద్రాధికారి భరత్ ప్రసంగిస్తూ "భారతదేశం సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకోవడంలో సఫలీకృతం అయిందని, సేంద్రీయ వ్యవసాయం, పునరుత్పాదక వనరులు, డిజిటల్ చెల్లింపులు వంటి రంగాలలో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచింద"న్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివాకర్ రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. వారు "భారతదేశ నాయకత్వంలో జి-20దేశాలు ఆరోగ్య, పర్యావరణ రంగాలలో అభివృద్ధి చెందడానికి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో" వివరిం చారు. ఆచార్య సుబ్రహ్మణ్యరాజు, భరత్ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.విశ్వవిద్యాలయం నిర్వహించిన క్విజ్, వక్తృత్వపోటీ, జి-20 మాక్ సదస్సులలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఒ. ప్రణతి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, పి. సి. లక్ష్మీకాంత్ వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.

వైసీపీ పాలనలో దందాలు..దోపిడీలు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మినిస్టర్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం 11గంటల సమ యంలో వేపరాల క్రాస్ వద్ద రాయదుర్గం నియోజకవర్గంలోకి భవిష్యత్తుకు

భరోసా బస్సు యాత్ర ప్రవేశించింది. తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి కదరం పల్లి, ఆవుల దట్ల గ్రామాలకు చేరుకునే లోగా కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకోవడంతో సందడి నెలకొంది. కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ను అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి పేదలపై భారాన్ని మోపుతూ నియంతృత్వ పాలనను ప్రజలపై రుద్దుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో రావణకాష్టంగా తయారైందని మండిపడ్డారు. పేదలు నిత్యావసర వస్తు ధరలతో సతమతమవుతుంటే అమాయకులపై విద్యుత్ ఛార్జీలు, బస్సు చార్జీలు, నిత్యవసర చార్జీలు , చెత్త పై పన్ను, ఇంటి పన్ను , తాగునీటి పన్ను పెంచి అమాయకుల నడ్డి విరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని వివరించారు. మరొకసారి జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి పేదలు నివసించే పరిస్థితి కూడా ఉండదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మట్టి, ఇసుక, కంకర దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడని విమర్శి ంచారు. సమాజంలో ఏ వర్గానికి న్యాయం చేయని రామచంద్రారెడ్డి తాను నమ్మిన వారికి మాత్రం అక్రమ మద్యం మట్టి ఇసుక తరలింపులో సహాయం చేస్తూ వారి సాయంతో లక్షలను కొల్లగొడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓటేసి భారీ మెజార్టీలు గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను సీఎంగా చూసేంతవరకు తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రజలు విశ్రమించబోరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం....పయ్యావుల కేశవ్ అంతకుమునుపు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో రాష్ట్రం 40అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఎక్కడ చూసినా అవినీతి పెరిగిపోయిందన్నారు. వైయస్సార్ నాయకులు గుండాలు మాత్రమే తయారై పేదలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. సామాన్యులు ఇళ్లలో నిద్రపోయే పరిస్థితి లేకుండా చేశారని, పోలీసుల సాయంతో పేద అమాయక ప్రజలపై కేసులను నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక దళితులపై అనేకమార్లు అనేక మందిని పొట్టన పెట్టుకుని వారి మాట వినకపోతే హింసించిన అనేక ఘటనలు మన కళ్ళ ముందు మెదులుతూనే ఉన్నాయని తెలిపారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, నాలుగేళ్లుగా మైనర్ బాలికల పైన విద్యార్థుల పైన మహిళా కూలీల పైన అత్యాచారాలు జరపడం నిలదీస్తే ప్రాణాలు తీయడం ఇదే వైసీపీ ప్రభుత్వఅజెండాగా పెట్టుకున్నారని రాష్ట్రవ్యాప్తంగామహిళలు గుర్తించాలని జిల్లా టిడిపి నాయకులు పార్థసారథి, పల్లె రఘునాథ్ రెడ్డి, బీటీ నాయుడు, హనుమంతరావు చౌదరి, గుండుమల తిప్పేస్వామి, ఉమా మహేశ్వర నాయుడు, కళ్యాణదుర్గము, రాయదుర్గం నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలుభారీ ఎత్తున పాల్గొన్నారు.

జూలై 2న గురుకుల పాఠశాల బంద్

విశాలాంధ్ర - కూడేరు : అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ బాలికల గురుకుల పాఠశాలలో అభం శుభం తెలియని ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత విద్యార్థినిని అక్కడే పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో బయట వ్యక్తి ద్వారా అత్యాచారం జరగడం జరిగిందని, తక్షణమే ఇటువంటి వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గతంలో నిర్లక్ష్యంగ వ్యవహరిస్తూ పనిచేసిన ప్రిన్సిపాల్ ను సిబ్బందిని సస్పెండ్ చేయాలని, అత్యాచార నిందితులను కఠినంగ శిక్షించాలని, వారికి సహకరించిన సిబ్బందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, గురుకుల పాఠశాలలకు పూర్తిస్థాయిలో సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని, విద్యార్థి నులు భయభ్రాంతులకు గురికాకుండ వారిపట్ల ప్రభుత్వం అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతూ జులై 2న విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల బందుకు వి హెచ్ పి ఎస్, ఎం అర్ పి ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఉరవకొండ బాలికల పాఠశాల బందులో విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు బాధ్యత గల ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులురాజు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, శివయ్య,సిద్దయ్య,ఆంజనేయులుతదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పై గ్రామసభ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : రీసర్వే కార్యక్రమంపై బొమ్మనహాళ్ గ్రామ

సచివాలయంలో బుధవారం రైతులకు తహశీల్దార్ శ్రీనివాసులు గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వేపై రైతులకు ఉన్న రీ సర్వే పై అవగాహనా చేశారు. రాబోయే కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా రీ సర్వే ద్వారా సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తామని, రికార్డు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం సర్వేయర్ రవితేజ, సర్పంచ్ వన్నమ్మ, రైతులు పయ్యావుల మోహన్‌బాబు, పయ్యావుల సత్య నారాయణ, పయ్యావుల అనిల్, లాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : ఎఐఎస్ఎఫ్ జులై నాలుగు నుండి ఆరు వరకు మంత్రాలయంలోజరగనున్న రాయలసీమ జిల్లాల విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయి స్వామి, కార్యదర్శి చిరంజీవిలు పేర్కొన్నారు. అనంతరం శిక్షణ తరగతుల కరపత్రాలను అనంతపురం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో బుధవారం విడుదల చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు మాట్లాడుతూ.. దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ చేస్తున్నారు. విద్యార్థులకు స్ఫూర్తిగా భగత్ సింగ్ అంబేద్కర్ వంటి జీవిత చరిత్రలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ పాలకులకు తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారు బాల్యం నుండే విద్యార్థుల మెదడులలో మతతత్వ భావజాలాన్ని నింపడంలో మోడీ ప్రభుత్వం కుట్రకు పూనుకున్నారన్నారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడానికి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పేరుతో విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. యూనివర్సిటీలలో విద్యార్థులు చేరడానికి మొగ్గు చూపడం లేదన్నారు యూనివర్సిటీలో సరైన వసతులు లేక యూనివర్సిటీలు మూసి వేసే స్థితికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయన్నారు. ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య అర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్ నాయకులు మంజు చందు బాషా జగదీష్ కుమార్ కార్తిక్ దినేష్, అశోక్ పాల్గొన్నారు.

చైతన్య రథయాత్ర కు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం నియోజకవర్గం నికి భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర రావడంపై బొమ్మనహాల్ ను మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు బుధవారం రాయదుర్గం కనేకల్ ప్రాంతాల్లో జరిగిన బస్సు యాత్ర కార్యక్రమానికి మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మనహాల్, శ్రీధర ఘట్ట, గోవిందవాడ, గోనెహాల్, దేవగిరి దర్గాహెూన్నూరు, ఉద్దేహాల్ ఎల్బీనగర్ తదితర గ్రామాల నుండి వేలాదిమంది టీడీపీ శ్రేణులు బస్సు యాత్రకు తరలి వెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చంద్రహాస్ తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి టిడిపి మండల కమిటీ రామిరెడ్డి సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు యర్రగుంట్ల వెంకటేశులు మాజీ జెడ్పిటిసి జగన్నాథరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు అప్పారావు పయ్యావుల అనిల్ మాజీ డైరెక్టర్ మహేంద్ర క్లస్టర్ కన్వీనర్ మాలపాటి ధనంజయ పయ్యావుల మోహన్ సోమనాథ గౌడ్ కొత్తపల్లి అరుణ్,టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప అర్గనైజ్ సెక్రెటరీ రాతింటి వన్నూరు స్వామి, జిల్లా అధికార ప్రతినిధి ఎస్సీ నాగరాజు నవీన్ బీసీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సంగప్ప, మజ్జిగ నాగరాజు,గోరంట్ల వెంకటేశులు, పల్లి తిప్పేస్వామి తెలుగు యూత్ నాయకులు కావలి ప్రభు,కావలి రాము, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 29, జూన్ 2023

దానిమ్మ,మామిడి చెట్లు దగ్ధం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు సమీపంలోనే లింగారెడ్డివల్లి రహదారిలో కొత్తచెరువుకు చెందిన కోళ్ల సుబ్బన్న అనే రైతు తన పొలములో మామిడి చెట్లు, దానిమ్మ చెట్లు ఈ పంటను సాగు చేసుకున్నారు. ఈ చెట్లకు గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి నిప్పు పెట్టడంతో చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. వాటితో పాటు చెట్ల కున్న డ్రిప్పు పైపులైను పూర్తిగా కాలిపోయాయి. ఉదయం రైతు వెళ్లి చూడగా కాలిపోయిన సంఘటనను చూసి ఆయన ఆందోళన చెందారు. దాదాపు 5 లక్షల పైబడి నష్టం వాటిల్లింది చెట్లు 10 సంవత్సరాలు పైన సాగు చేసుకుంటున్నానని, తీరా కాపు కొచ్చిన సమయంలో ఇలా జరగడం రైతు ఫీవర్ నష్టానికి గురి కావాల్సి వచ్చింది. నష్టపోయిన ఈ రైతు నే ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

రాయలసీమ జిల్లాల శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కదిరి : జులై 4నుండి 6వ తేది వరకు కర్నూల్ జిల్లా మంత్రాలయంలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాయలసీమ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని బుధవారం కదిరి పట్టణంలోని స్థానిక బాలుర జూనియర్ కళాశాల నందు శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ శిక్షణ తరగతులకు జిల్లాలోని ఏఐఎస్ఎఫ్ నాయకులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు దాటినప్పటికీ విద్యకు పెద్దపీట వేస్తామని గొప్పలు పలుకుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టడం వలన విద్యా వవస్థను మరింత అభివృద్ధి చేయొచ్చని రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. తప్ప వాటి వలన గ్రామీణ స్థాయిలో పేద,మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేసేటటువంటి కుట్ర అని పేర్కొన్నారు. ఇటువంటి అనేక అంశాలపైన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై, యువతను నమ్మించి మోసం చేసినవంటి విధానాల పైనా సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించేందుకు రాయలసీమ వ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కదిరి పట్టణ నాయకులు తేజ సంజీవ్, చిన్న, రమేష్ , నవీన్, రాజు, హరీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఏఐఎస్ఎఫ్ (అఖిల భారత విద్యార్థి సమైక్య)

ఆధ్వర్యంలో జులై 3,4,5వ తేదీలలో మంత్రాలయంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న రాయలసీమ విద్యా,వైజ్ఞానిక, రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జయవర్ధన్, యాసీన్, మురళీ చరణ్, గణేష్ ,మహేష్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

30న విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ సబ్ స్టేషన్ల ముందు ఆందోళనలు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఈనెల 30వ తేదీ పెంచిన విద్యుత్ ఛార్జీల పైన సబ్ స్టేషన్ల ముందు ఆందోళన చేస్తున్నట్లు జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో పెంచిన విద్యుత్ చార్జీల పైన సీపీఐ,సీపీఎంనాయకులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెంచిన కరెంట్ చార్జీలు అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని ట్రూ ఆఫ్ చార్జెస్ పేరుతో విద్యుత్ చార్జీలు తగ్గించాలన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్నిమండల కేంద్రాలలో సబ్ స్టేషన్ల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపుని స్తున్నామన్నారు. అధికారంలో వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని రెండు వందల యూనిట్ల లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికిన జగన్ సర్కార్ నాలుగు ఏండ్లలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి 20వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది అన్నారు. ఇటీవల విద్యుత్ చార్జీలు ఇబ్బడిముబ్బిడిగా వస్తున్నాయని ప్రజల వాపోతున్నారు అన్నారు.రాష్ట్రంలో దాదాపు 1.89 లక్షల. (ఒక కోటి ఎనభై తొమ్మిది లక్షల) మంది వినియోగ దారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో 13. 500కోట్ల వృధా ఖర్చుకు.రాష్ట్రప్రజలపై మరోమారు కరెంట్ చార్జీలు పెంచడానికి రాష్ట్రప్రభుత్వం సన్నద్ధం అవుతుందన్నారు.ప్రజలు అందరు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని వేమయ్య తెలిపారు.కావున ఈ నెల 30 సబ్ స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈఎస్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బ్యాళ్ల అంజి, పాల్గొన్నారు.

కదిరి: పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఈనెల 30న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళను జయప్రదం చెయ్యాలని సీపీఐ సిపీఎం నాయకులు తెలిపారు.బుధవారం పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లియకత్ అధ్యక్షతన సిపిఐ సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపుగా 9సార్లు వివిధ రకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలు పెంచారని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా పాటిస్తోందని ఒక్కో విద్యుత్ మోటార్ 13000 రూపాయల చొప్పున వసూలు చేస్తూ అదాని గ్రూప్ లకు కాంట్రాక్టు అప్ప చెప్పి కేంద్ర ప్రభుత్వం వారికి దొచిపెడుతోందని మండి పడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల నడ్డి విరిచే విధంగ వ్యవహరిస్తోందని పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షా పార్టీల అధ్వర్యంలో విద్యుత్ స్టేషన్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయ ప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి కదిరప్ప,సిపిఎం పట్టణ కార్యదర్శి జి ఎల్ నరసింహులు, సిపిఐ డివిజన్ సహాయా కార్యదర్శులు ఇమ్రాన్,రాజేష్, సహాయ కార్యదర్శి మనోహర్, శేషం మహేంద్ర సిపిఎం పట్టణ కమిటీసభ్యుల,జగన్ మోహన్, రామమోహన్, బాబ్జన్ పాల్గొన్నారు.

ఎన్పికుంట: రాష్ట్రవ్యాప్తంగా పెంచిన కరెంట్ చార్జీలు అప్రకటిత కరెంట్ కోతలు, ట్రూ ఆఫ్ చార్జెస్ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని స్థానిక సబ్ స్టేషన్ ముందు సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి రమణ, సిపిఐ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఎం మండల నాయకులు నాగిరెడ్డి ,నాగరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోని సబ్ స్టేషన్ల ముందు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సిపిఐ, సిపిఎం మండల నాయకులు వివరించారు. రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - అగళి : మండలంలో ముందస్తు వర్షాలకు సాగుచేసిన వేరుశనగ పంటలో అక్కడక్కడా వేరుకుళ్లు తెగలు కనిపిస్తుందని వెంటనే సస్యరక్షణ చర్యలు చెపట్టాలని ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. వేరుకుళ్లు నివారణకు 180 కిలోల పశువులఎరువు 20 కిలోల వేపపిండి 12 కిలోల ట్రైకోడెర్మా విరిడిని ఉత్పత్తి చేసుకొని ఎకరాపొలంలో 25 కేజీల ఇసుకను కలుపుకొని నెలలో తడి ఉన్నప్పుడు చెల్లాలన్నారు.ఆలా చేసుకోవడం వల్ల బ్యాక్టీర్య జీవ పదార్థము గా పరిణతి చెంది వేరుకుళ్లు కు కారణమైన క్రిమిని తినేస్తుందన్నారు. తద్వారా వేరు కుళ్లు చీడపిడా నుంచి బయట పాడచ్చన్నారు వ్యాధి రాని రైతులు కూడా ఈ పద్ధతిని పాటించి వేరుకుళ్లు నుండి నివారణ చేసుకోవచ్చన్నారు.రైతులు ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చెప్పటితే మంచి దిగుబడులు పొందడానికి ఆస్కారం ఉంటుందన్నారు.

యువతకు ఆదర్శం రక్తబంధం ఆర్గనైజేషన్ సంస్థ

విశాలాంధ్ర-ధర్మవరం: నేటి యువతకు రక్షబంధన్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్,గ్రూపు సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వేలాది మందికి రక్తదానం ప్లేట్లెట్స్ అందడం, నిజంగా బాధితులకు పునర్జన్మ ఇచ్చినట్లు అవుతోంది. అనంతపురం ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో అత్యవసర సమయంలో జీవన్ కిషోర్ అనేవారికి జ్వరము వలన పూర్తిగా తగ్గిపోవడంతో సమాచారం వచ్చిన వెంటనే కన్నా వెంకటేష్, దీపు బ్లడ్ బ్యాంకు కు వెళ్లి, ప్లేట్లెట్స్ ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు తాను 20 సార్లు రక్తదానం చేశానని 12 సార్లు ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, రక్త దానం రుణం తీర్చుకోలేనిదని, విలువ కట్టలేనిదని, మానవతా విలువలను ప్రోత్సహించే ఈ రక్త దానం మహాదానమని వారు తెలిపారు. ప్రమాద బాధితులకు, ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు, అదేవిధంగా ప్లేట్లెట్స్ ను ఇవ్వడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకుంటే మానవ జన్మకు సార్థకం ఉంటుందని తెలిపారు. డబ్బుతో ప్రతి వ్యక్తి ఏదైనా సాధించగలడు. కానీ కొనలేని వస్తువు ఒక్క రక్తదానం మాత్రమేనని తెలిపారు. రక్తదానం వలన ఎంతోమందికి ప్రాణాలను ఇచ్చిన వాళ్ళము అవుతారని తెలిపారు. రక్త బంధం ఆర్గనైజేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

30న ధర్నాని విజయవంతం చేయండి

విశాలాంధ్ర- ముదిగుబ్బ : విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా సీపీఐ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీ మండల కేంద్రమైన ముదిగుబ్బ సబ్ స్టేషన్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు గుంజేపల్లి కృష్ణయ్య, తిప్పయ్య, దాబా కృష్ణ, శ్రీరాములు, ఆ దెబ్బ, తుమ్మల చిన్నప్ప,రామకృష్ణ పాల్గొన్నారు.

3న పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ప్రతినెల పౌర్ణమి గరుడ సేవను దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఈవో వెంకటేశులు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై మూడవ తేదీన పౌర్ణమి గరుడ సేవను సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారిని గరుడ వారి ప్రత్యేక వాహనంలో పట్టణ పురవీధులలో ఊరేగింపుగా వెళ్లడం జరుగుతుందన్నారు. గరుడ సేవ దాతలుగా కోటి లక్ష్మి వెంకటేశ్వర్లు,, సువర్ణ రాణి,, కోటి రూపా దేవి, కోటి శ్రీవత్స, చిరంజీవి కోటి అచ్యుత రామ్, లక్ష్మీ, తో మ్మండ్రా సిద్దేశ్, తోమంద్ర సాయి శివ తేజలు వ్యవహరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా స్వామివారిని వివిధ పూలచే చక్కగా అలంకరించి వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించిన తర్వాత దాతలకు సత్కార కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. తదుపరి స్వామి వారు పట్టణ పురవీధులలో ఊరేగుతారని తెలిపారు. కావున ఈ గరుడసేవ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

104 సేవలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చిలమత్తూరు రూరల్ : మండలంలోని కోడూరు పంచాయతీ కంబాల్ల పల్లె గ్రామంలో జరుగుతున్న 104వాహనం ద్వారా అమలు జరుగుతున్న వైద్య సేవలను బుధవారం జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధి లోని గర్భవతులను నమోదు చేయుట, హైరిస్క్ గర్భవతులను గుర్తించుట, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం మొదలగు విషయాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో పర్యటించి ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా అమలు జరుగుతున్న వైద్య సేవలను విచారించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ హర్ష మిత్ర, సిహెచ్ఓ జయచంద్ర కుమార్,పర్యవేక్షకులు గోవిందప్ప,ఎపిడి మియోలగజిస్ట్ బాలాజి నాయక్,సిబ్బంది.ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



నవరత్నాల పేరిట సీఎం మోసం చేయడం లేదా..?

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలో నవరత్నాల పేరిటన జరుగుతున్నటువంటి మోసాలను మొదట ముఖ్యమంత్రి అరికట్టాలని, ఈ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలలో జరుగుతున్నటువంటి అవకతవకలను గుర్తించండి.. అంతేగాని.. నోటికి ఇష్టం వచ్చినట్లు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను మాట్లాడడం, ఇది సరైన పద్ధతి కాదని, హేయమైన చర్య అని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం చిలకం వారి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పేరిటలో గల ప్రజాసంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కార్యాలయం నుండే బటన్ నొక్కి పని పూర్తి చేసుకోవచ్చు అని, అదేపనిగా రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి, బటన్ నొక్కి ప్రతిపక్షాలను తిట్టడమే ఒక పనిగా పెట్టుకోవడం ఏమి పద్ధతి.. ముఖ్యమంత్రి కే తెలియాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రకు ప్రజల నుండి వచ్చే స్పందన చూచి ఓర్వలేకనే, ఎదురుదాడికి దిగడం వ్యక్తిగత దూషణలు, వైవాహిక జీవితాలతో ముఖ్యమంత్రి మాట్లాడడం సమంజసం కాదని దుయ్యబట్టారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిపక్షాలు సమావేశాలు, పోరాటాలు చేస్తే, అక్రమ కేసులు పెట్టడం, బెదిరించడం వారికి మామూలు అయిందని తెలిపారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం లేదని? ప్రతిపక్ష నాయకుడిలా మాట్లాడేలా ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఎన్ని పెళ్లిళ్లు చేసుకుంటే మీకెందుకని?, అంతేకాకుండా కుటుంబ వ్యవహారాలపై మాట్లాడడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. మరొక విషయం గుర్తు చేస్తూ... మీ కుటుంబంలోనే మీ పెద్దవాళ్లు, రెండు పెళ్లిళ్లు చేసుకోవడం నీకు గుర్తు లేదా? అని వారు విమర్శించారు. ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి గాని, ప్రతిపక్షాలపై దూషణలు చేస్తూ.. తిట్టడం ఎందుకని? వారు ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రము అప్పుల పాలు అయిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక, రాష్ట్రంలో కంపెనీలు స్థాపించక, ఉచిత పథకాల పేరిటన, సభలలో ప్రజలను మోసపుచ్చే విధంగా ప్రసంగాలు చేయడం, ఇకనైనా మానుకోవాలని వారు హితవు పలికారు. ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి మొదట సంస్కారంతో మాట్లాడటం నేర్చుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వములో ప్రతిపక్షాల యొక్క పని.. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎత్తిచూపి, పరిష్కరించేందుకే ఉన్నాయని తెలిపారు. మరి ప్రతిపక్షాలను ప్రతిసారి దూషించడం.. ముఖ్యమంత్రికి ఒక వృత్తిగా మారిందని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రజలను ఆదుకునే చర్యలను చేపడుతూ, వారి ద్వారా మంచి గుర్తింపు వచ్చేలా రాష్ట్ర పాలన అందించాలని వారు హితవు పలికారు. వారాహి యాత్రలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు, అక్రమాలను రాష్ట్రమంతా తిరిగి, ప్రజలకు తెలిపి, చైతన్య పరుస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికే జనసేన పార్టీ కట్టుబడి ఉందని, మరోసారి వారు గుర్తు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-తలుపుల : మండలం పరిధిలో ఉన్న, నూతనకాలువ గ్రామ సచివాలయం పరిధిలోని బండ్లపల్లి, పల్లవాండ్లపల్లి, నంగివాండ్లపల్లి, దిగువ మాలపల్లి, దిగువ బైయగారిపల్లి, వైయస్సార్ కాలనీ, దిగువ మాదిగ పల్లి, బండ్లపల్లి బీసీ కాలనీ, ఎగువమాలపల్లి నాగప్పగారిపల్లి నందు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యేకు ప్రజలు పూలమాలలతో,మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి సీఎం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.వార్డులో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు.ఎంపీపీ రఫీ నాయక్, మాజీ సర్పంచులు బిఎస్ నారాయణరెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాయలసీమ సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ డీకే బాబు, ఫయాజ్, బోర్ వెల్స్ మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు టోపీ రమణ, చింతమనేని గోపాల్ రెడ్డి, సంబంధించిన అధికారులు,వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పరిధిలోని ఆర్టీవో చెక్ పోస్ట్ దగ్గర ఉన్న పుల్లేకమ్మ గుడి వెనుక వైపున అటవీప్రాంతంలో జూదం ఆడుతున్న 6 గురు జూదరులు అరెస్ట్ చేసి వారి నుండి 5020 /- డబ్బు మరియు 4 సెల్ ఫోన్స్ స్వాధీనము చేసుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది. పెకట ఆడుతున్న వారందరూ సోమందేపల్లి వాసులుగా గుర్తించడం జరిగిందనీ ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

ఓటర్ జాబితా పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బుక్కపట్నం: ఓటర్ నమోదు జాబితాపై బుధవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు ఓటర్ నమోదుపై వీఆర్వోలు, బి ఎల్ వో లకు ఆర్డీవో భాగ్యరేఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పారదర్శంగా నిర్వహించాలని అదేవిధంగా నమోదు ప్రక్రియను వేగవంతం చేసి యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని బిఎల్వోలు ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించి మరణించిన వారి వ్యక్తుల పేర్లు ఉంటే జాబితా నుంచి తొలగించాలని, ఆధార్ అనుసంధానం వంటి వాటి వివరాలు సేకరించి ఓకే ఇంటిలో పదిమంది పైగా ఓటర్ జాబితా ఉంటే వాటికి పరిశీలించి నివేదికలందు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కరుణాకర్ ,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నల్లమాడ: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ కొండన్న అధ్యక్షతన పండ్లతోటల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలం లో 2023-24 సంవత్సరం మంజూరై పండ్లతోటల రైతులు 72 మంది హాజరైనారు. ముఖ్య అతిథి గా ఎంపీపీ సునీతబాయ్, వైస్ ఎంపీపీ కాలసంద్రం సూర్యనారాయణ లు హాజరైనారు. ఈ కార్యక్రమం లో ఎపిఓ లు సూర్యనారాయణ, సుభాన్, ఈసీ షేక్షవలి,ప్లాంటేషన్ సూపర్ ఫీల్డ్, టెక్నికల్ రైతులు పాల్గొన్నారు. కాలనుగుణంగా ఉపాధి హామీలో ఏవైనా మార్పులు ఉంటే సిబ్బంది ఇచ్చే సూచనలు తూ.చ. తప్పక పాటించాలన్నారు. కేంద్రం బృందం రెండు రోజుల క్రితం మండల పర్యటన చేసినపుడు, రింగ్ ట్రెంచ్, పూలమొక్కల పెంపకం వంటి పనులు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారని, ఎక్కువమంది ఈ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలనికూడా కోరారు.

మంచి నీటి ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-లేపాక్షి: గౌరిగానపల్లిలో గ్రీన్ కో శ్రీరామ్ పవర్ సోలార్ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మంచి నీటి శుద్ధి ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ నిర్మల చేతులు మీదుగా బుధవారం ఉదయం ప్రారంభించారు. గతంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తమ గ్రామానికి మంచినీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటు చేయాలని గ్రామస్థుల ద్వారా సర్పంచ్, గ్రామ పెద్దలు సోలార్ ప్రాజెక్ట్ వారి దృష్టికి తీసికెళ్లారు. ఇందుకు స్పందించిన సోలార్ ప్రాజెక్ట్ వారు సుమారు రూ. 5.50 లక్షలు వ్యయంతో కొత్తగా ప్లాంట్ను ఏర్పాటు చేసారు. ఈనేపథ్యంలో ఈ ప్లాంట్ను ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు ప్రాజెక్ట్ వారు ఎంతో ధృఢ సంకల్పంతో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకుని మంచినీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, ప్రాజెక్ట్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ పాలనలోనే అభివృద్ధి ,సంక్షేమం

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే అభివృద్ధి సంక్షేమం జరుగుతోందని పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు, గోరంట్ల మండలంలోని వానవోలు పంచాయతీ పెట్లకుంట్లపల్లి, ఉగ్రరంపల్లి, బాచన్నపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళుతూ గత నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధి పొందిన అర్హులకు లబ్ధిని వివరిస్తూ ఇంకా ఏమైనా పథకాలు కావాలంటే వెంటనే అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలపాలని గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాషా, సర్పంచ్ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా మండల అధ్యక్షునిగా లక్ష్మీపతి

విశాలాంధ్ర -అమడగూరు : మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి కళ్యాణమండపంలో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఆమడగూరు మండల పాత్రికేయులు సమావేశమై ఏపియుడబ్ల్యూ జె మండల మీడియా నూతన అధ్యక్షునిగా సోమ గట్టు లక్ష్మీపతిని (విశాలాంధ్ర) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా రమేష్ (ఆంధ్రప్రభ), గౌరవ సలహాదారులుగా సూర్య ప్రకాష్ రెడ్డి (సాక్షి), గౌరవాధ్యక్షులుగా వెంకటేష్ (ప్రజాశక్తి), కోశాధికారిగా సోమశేఖర్ (జనసముద్రం), కార్యవర్గ సభ్యులుగా రాజశేఖర్ (పల్లె వాణి న్యూస్) ఆదినారాయణ (జన చైతన్య న్యూస్) హనుమంతు (నమస్తే సీమాంధ్ర),నవీన్ (ఈ వార్త),శ్రీనివాసులు (ఎన్5 న్యూస్), విజయ్ కుమార్ బాబు (కాకతీయ న్యూస్), పాల్గొన్నారు.

అమ్మఒడి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ

విశాలాంధ్ర-పుట్టపర్తి : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో బుధవారం జగనన్న అమ్మఒడి పథకం కింద వరుసగా 4వ ఏడాది బటన్ నొక్కి నగదు మొత్తాన్ని విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.పుట్టపర్తి కలెక్టర్ నుంచి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, ఇన్చార్జి డిఈఓ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో వరుసగా 4వ ఏడాది జగనన్న అమ్మఒడి పథకం కింద 1,60,397 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 208.516 కోట్లు జమ జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: కృష్ణాజిల్లా నూజివీడు పట్టణంలో ఈనెల 29వ తేదీ నుండి జూలై 2వ తేదీ వరకు జరిగే ఎనిమిదవ ఏపీ రాష్ట్ర జూనియర్ ఇంటర్ జిల్లా బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు కిరణ్మయి శర్మ తరుణ్ ఎంపిక కావడం జరిగిందని ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సెట్టిపీ జయచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు ఈ క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఎంపికైన ఈ క్రీడాకారులు ఈనెల 18వ తేదీన అనంతపురం జిల్లాలో ఇండోర్ స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ లో వారు మంచి ప్రతిభను ఘనపరిచి, ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ బాస్కెట్బాల్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సెట్టిపి జయ చంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదాయతుల్లా,కోచ్ సంజయ్, తదితర సీనియర్ క్రీడాకారులు అభినందన శుభాకాంక్షలుతో,హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ ఆపద సమయాలలో ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వము యొక్క లక్ష్యమని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నూరు గ్రామవాసి గంట మల్లీ ప్రమాదవశాత్తు ఇటీవల చెరువులో మునిగి, మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాద విషయాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డికి తెలపడంతో, వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ వైయస్సార్ బీమా పథకం కింద, బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదును ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ కార్యదర్శి వలీ భాష, వాలంటీర్ లోకేష్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందపల్లి కేంద్రంలోని

నల్లగొండరాయనపల్లి సబ్ స్టేషన్ వద్ద సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ట్రూ చార్జీలను తగ్గించాలని ధర్నా. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి శ్రీరాములు మాట్లాడుతూ కరెంటు కోతలు ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా పెంచిన కరెంట్ ట్రూ ఆప్ చార్జీలు పెంచి ప్రజలపై బారాలను వెయ్యటాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని 200 యూనిట్లు లోపు వారందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని నమ్మబలికి ఇప్పుడు జగన్ సర్కారు నాలుగేళ్లలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి 20వేల కోట్ల రూపాయలు భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాలస్వామి, పార్టీ సభ్యులు చాంద్బాషా, అల్లా బకాసు, దామోదర, రఫీకో, అంకన్న, అంజనమ్మ, గంగులమ్మ, అమర, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.